ప్రజల మాట ప్రగతి బాట

# చెన్నూర్ నియోజకవర్గం


చెన్నూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


రామకృష్ణాపూర్: అమరవీరుల స్తూపానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


చెన్నూర్ రూరల్ : కిష్టంపేట మాజీ సర్పంచ్ కుంబం మల్లా రెడ్డిని పరామర్శిస్తున్న విప్ బాల్క సుమన్

# అన్ని వర్గాలకు అండగా బీఆర్ఎస్

- చెన్నూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్ బాల్క సుమన్
- పలువురు బీఆర్ఎస్‌లో చేరిక

చెన్నూర్, నవంబర్ 3: అన్ని వర్గాలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం నిలిచిందని చెన్నూర్ నియోజకవర్గ అభ్యర్థి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. చెన్నూర్ మండలంలోని సుందరశాల గ్రామానికి చెందిన వంద మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి చెన్నూర్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ విప్ బాల్క సుమన్ శుక్రవారం కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో ప్రభుత్వ విప్ బాల్క సుమన్ చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులమై బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెల దామోదర్‌రెడ్డి, ఎంపీపీ మంత్రి బాపు, జడ్పీటీసీ మోతె తిరుపతి, వైస్ ఎంపీపీ వెన్నపురెడ్డి బాపు రెడ్డి, సుందరశాల సర్పంచ్ పాగే రాజమల్లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జుల్ఫీకర్, బీఆర్ఎస్ నాయకులు గుండ భాస్కర్‌రెడ్డి, అయిత సురేశ్ రెడ్డి, తదితరులు న్నారు.


చెన్నూర్ : బీఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులతో బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్ బాల్క సుమన్

**నాయకులకు, కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్**

చెన్నూర్ రూరల్, నవంబర్ 3: నాయకులకు, కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని చెన్నూర్ ప్రభుత్వ విప్ బాల్క సుమన్ అన్నారు. మండలంలోని కిష్టంపేటలో అనారోగ్యంతో బాధ పడడుతున్న మాజీ సర్పంచ్ కుంబం మల్లారెడ్డిని ఆయన పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని కోరారు. ఆయన మాట్లాడుతూ.. నాయకులను, కార్యకర్తలను బీఆర్ఎస్ పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటూ అండగా నిలుస్తున్నదని తెలిపారు. ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెల దామోదర్ రెడ్డి, సర్పంచ్ బుర్ర రాకేశ్ గౌడ్, నాయకులు అయిత సురేశ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

**జోరుగా ప్రచారం..**

చెన్నూర్ రూరల్, నవంబర్ 3: చెన్నూర్ మండలంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు ప్రచారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. మండలంలోని నాగాపూర్‌లో సర్పంచ్ అన్నల మానస తిరుపతి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం చేశారు. కొమ్మెర గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు తాళ్లపెల్లి కిరణ్, ముత్తరావుపల్లిలో సర్పంచ్ అయిత పార్వతి, నాయకులు అయిత సురేశ్ రెడ్డి, కిష్టంపేటలో సర్పంచ్ బుర్ర రాకేశ్ గౌడ్, ఆస్నాద్‌లో ఉప సర్పంచ్ నస్కూరి శ్రీనివాస్, ఓత్కులపల్లిలో సర్పంచ్ మాడ సుమలత మాధవ్‌రెడ్డి, సోమన్‌పల్లిలో సర్పంచ్ భీమిని శారద శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రచారాలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్రంలో ఇప్పటివరకు ప్రవేశ పెట్టిన పథకాలను గ్రామస్తులకు వివరిస్తూ ప్రచారం చేశారు. ఈ నెల 30న ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలని సూచించారు.

**చెన్నూర్‌లో...**

చెన్నూర్, నవంబర్ 3: ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి మరో సారి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజొద్దీన్ అన్నారు. చెన్నూర్‌లోని 4, 11వ వార్డుల్లోని బేతాలవాడ, పెద్దగూడెం, పంబాలవాడ, నడిమిగూడెం, కుమ్మరిబొాగుడ, మారెమ్మవాడల్లో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఎన్నికల ప్రచారం చేశారు. వార్డుల్లోని ఇంటింటికీ వెళ్లి సీఎం కేసీఆర్ ఇప్పటి వరకు అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను పంపిణీ చేసి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రేవెల్లి మహేశ్, వేల్పుల సుధాకర్, జగన్నాథుల శ్రీను, దోమకొండ అనిల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మానికరౌతు శంకర్, రుద్రబట్ల సంతోష్, మాజీ సర్పంచ్ సాధనబోయిన కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు రాంలాల్‌గిల్డా, పెండ్యాల లక్ష్మణ్, వేముల మహేందర్, కొండపర్తి వెంకటరాజం, ఎనగందుల ప్రశాంత్, జడల మల్లేశ్, నిమ్మల సంతోష్, నెన్నల భీమయ్య, తగరం సంపత్, ఎనగందుల గోపి, సుద్దాల ప్రశాంత్, మానిశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.


మందమర్రి : ఒకటవ జోన్‌లో..

**బీఆర్ఎస్ గెలుపుతోనే అభివృద్ధి**

కోటపల్లి, నవంబర్ 3 : భారత రాష్ట్ర సమితి గెలుపుతోనే చెన్నూర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని చెన్నూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బైస ప్రభాకర్ అన్నారు. కోటపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యేగా బాల్క సుమన్‌ను గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. విప్ బాల్క సుమన్ చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం చేసిన కృషిని వివరించడంతో పాటు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. చెన్నూర్‌లో అభివృద్ధి యజ్ఞం కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. మండలంలోని కొండంపేటలో పీఏసీఎస్ చైర్మన్ పెద్దపోలు సాంబాగౌడ్, ఎంపీటీసీ చంద్రగిరి శంకరయ్య, సర్వాయిపేట గ్రామంలో సర్పంచ్ పసునూటి వసంత కుమారి, నాయకులు కడార్ల ధనంజయ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు గట్టాగౌడ్, బీ మల్లయ్య, రాళ్ళబండి శ్రీనివాస్, సుందిళ్ల మొండి, వెంకటి, తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ ప్రచారానికి విశేష స్పందన**

రామకృష్ణాపూర్, నవంబర్ 3: చెన్నూర్ నియోజకవర్గంలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 1, 2వ వార్డుల్లో బీఆర్ఎస్ పార్టీ ఇంటింటా ప్రచారం శుక్రవారం జోరుగా సాగింది. నవంబర్ 30 తేదీన జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో చెన్నూరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాల్క సుమన్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని 1వ వార్డు కౌన్సిలర్ పోగుల మల్లయ్య, 2వ వార్డు కౌన్సిర్ పుల్లూరి సుధాకర్ ప్రజలకు మ్యానిఫెస్టోను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ పట్టణ ఇన్చార్జి గాండ్ల సమ్మయ్య, మాజీ జడ్పీటీసీ, కో–ఆప్షన్ సభ్యుడు కంభగోని సుదర్శన్‌గౌడ్ ముఖ్యఅతిథులుగా హాజరై ముందుగా 2వ వార్డులోని జ్యోతినగర్‌లో గల తెలంగాణ అమరవీరుల స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు మరింతగా అమలు జరిగేందుకు రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓట్లేసి చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా బాల్క సుమన్ గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. తారకరామాకాలనీ, అల్లూరి సీతారామరాజు నగర్, జ్యోతినగర్, జోడు పంపుల ఏరియాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ప్రజలు అడుగడుగునా ప్రచారం చేస్తున్న నాయకులకు మంగళహారతులతో బొట్టు పెడుతూ ఆహ్వానం పలికి సన్మానిస్తూ కారు గుర్తు ఓటు గెలిపిస్తామని ముక్తకంఠంతో చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు జాడి శ్రీనివాస్, బొద్దుల రమ్యా ప్రేమ్‌సాగర్, గడ్డం సంపత్‌కుమార్, గడ్డం విజయలక్ష్మీ రాజు, నాయకులు వేముల వెంకటేశం, జక్కనబోయిన కుమార్, బూమన్న గౌర్, ఆశనవేన సత్యనారాయణ, పిల్లి సతీశ్, సాంబయ్య, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

**ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలి**

మందమర్రి, నవంబర్ 3: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నియోజకవర్గ పర్యటన సందర్భంగా ఈ నెల 7న మందమర్రి పట్టణంలోని సింగరేణి పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రగతి నివేదన సభకు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నాయకులు ప్రజలను కోరారు. మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో శుక్రవారం ఇంటింటా ప్రచారం చేశారు. మహిళా నాయకురాళ్లు మహిళకు బొట్టు పెట్టి సీఎం కేసీఆర్ సభకు ఆహ్వానించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో పత్రాలను ప్రజలకు అందజేశారు. గతంలో ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మున్సిపాలిటీ పరిధిలోని దీపక్ నగర్, రామన్ కాలనీ, ఒకటవ జోన్, అంగడిబజార్, మార్కెట్, పాలచెట్టు ఏరియాలో బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ఈ నెల 30న జరగనున్న శాసన సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేసి ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

**జోరుగా ప్రచారం ..**

మందమర్రి రూరల్, నవంబర్ 3:మందమర్రి మండలంలోని వెంకటపూర్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గడప గడపకూ తిరుగుతూ ఎన్నికల ప్రచారం చేశారు. జడ్పీటీసీ వేల్పుల రవి ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలోని ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్‌ను వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటపూర్ సర్పంచ్ తిరుపతి, నాయకులు తదితరులున్నారు.

**సీఎం సభను విజయవంతం చేయాలి**

మందమర్రి, నవంబర్ 3: ఈ నెల 7న మందమర్రి పట్టణంలోని సింగరేణి పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అభివృద్ధి నివేదన, ప్రజాశీర్వాద సభను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ పిలుపు ఇచ్చారు. మందమర్రి పట్టణంలోని బీఆర్ఎస్ బీ1 కార్యాలయం వద్ద శుక్రవారం రాత్రి బీఆర్ఎస్ సోషల్ మీడియా, యువజన, విద్యార్థి సంఘాలు, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) నాయకులతో వేర్వేరుగా సమావేశాలు నిర్వహించారు. సభకు ప్రజలు భారీ సంఖ్యలో తరలి వచే విధంగా చూడాలన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ అనుబంధ సోషల్ మీడియా, యువజన, విద్యార్థి సంఘాల, టీబీజీకేఎస్ నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బాల్కసుమన్.


చెన్నూర్ : నాగాపూర్‌లో..


కోటపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న ఏఎంసీ వైస్ చైర్మన్ బైస ప్రభాకర్


మందమర్రి రూరల్ : ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు